# ప్రతీకారం

తనను దుల్హన్ పాషా (కొత్తకోడలు) పిలుస్తున్నదని వినగానే తుళ్ళిపడ్డాడు పాషా. దిగ్గున తలెత్తి చూశాడు. గుమ్మంలో తలుపుకానుకొని నిలుచుని ఉంది చమ్కీ, చిలిపిగా నవ్వుతూ, తనని మింగేసేట్టు కవ్వింపుగా చూస్తూ.

దాన్ని చూడగానే అసహ్యమూ, కోపమూ పుట్టుకొచ్చాయి పాషాకు. అది ఎప్పుడూ ఇంతే. ఏపుగ ఎదిగిందన్న మాటేగాని బొత్తిగా పిల్లగాయనం పోలేదు. తనని చూడగానే రెచ్చిపోతుంది. 'ఢీ' కొట్టింది పూర్కోడు. కిలకిలా నవ్వుతూ పారిపోతుంది. అది చూసి తక్కిన నౌకర్లంతా తనని ఎగతాళి పట్టిస్తారు. వాళ్ళకి తోడు దాని తల్లి రజ్జా మామా (వంటలక్క) ముసిముసి నవ్వుల్తో దాన్నింకా పురికొల్పుతూంటుంది. చాటు మాటుగా మంచి మంచి వంటలు చమ్కీ చేత తనకు పంపిస్తూంటుంది. చమ్కీని తనకు అంటగట్టాలని ముసలిదాని ఆశ. అది తెలిసినప్పటి నుంచీ వాళ్ళంటే మరీ ఏవగింపుగా ఉంది పాషాకు. చమ్కీని తప్పించుకు తిరగలేక చచ్చిపోతున్నాడు.

"ఏమిటి, అలా చూస్తున్నావ్?... బావున్నానా?" అంటూ వంకర్లు పోయింది చమ్కీ, దుపట్టా (వోణి) జారవిడుస్తూ.

"ఛీ! పో..." అంటూ గద్దించాడు.

జవాబుగా కిలకిలా నవ్వింది చమ్కీ. "దా,దా, దుల్హన్ పాషా వెంటనే రమ్మన్నారు" అంటూ తుర్రుమంది.

పాషా ఆలోచనలో పడ్డాడు. దుల్హన్ పాషా! నవాబ్ పాషా భార్య దుల్హన్ పాషా!!. తనకేమీ కొత్తకాదు. ఇప్పుడీ ఇంటికి కోడలుగా వచ్చింది కాని, అసలు ఈ ఇంట్లోనే పుట్టి పెరిగింది. నవాబ్ పాషా బాబాయి ఛోటే నవాబ్ కూతురుగా ఈ ఇంట్లోనే పుట్టింది. అల్లారు ముద్దుగా పెరిగింది. చిన్నప్పుడు బొద్దుగా, అచ్చంగా కర్పూరపు బొమ్మలాగేఉండేది,

రేపు పొద్దున్నే నిన్ను ఆసుపత్రికి తీసుకెళ్తాను. వస్తా" అంటూ లేచి వెళ్ళిపోయాడు.

అమ్మ పెద్దగా నిట్టూర్చింది.

పాషాకేమీ అంతుపట్టలేదు. నవాబుకూ, అమ్మకూ ఏమిటి సంబంధం అన్న అనుమానం తీరక ఆలోచనల్లో బుర్ర వేడెక్కి పోయింది. మళ్ళీ ఎప్పుడు నిద్రలోకి జారుకున్నాడో తెలీనేలేదు.

"పాషా, పాషా" అంటూ ఎవరో కుదుపుతోంటే లేచికూచున్నాడు. గదంతా నౌకర్లతో నిండిఉంది. ప్రక్కకు తిరిగి చూశాడు. అమ్మ పడుకుని ఉంది. మొహం నిండా దుప్పటి కప్పేసి ఉంది. ఏం జరిగిందో గ్రహించు కోగానే "అమ్మా" అంటూ కేకపెట్టి అమ్మ మీద పడి పెద్దగా రోదించటం మొదలెట్టాడు. అందరూ వోదార్చారు. నౌకర్లందరిలోకి పెద్దవాడు 'బాబా, పాషాని బలవంతాన లేపుకెళ్ళి బయట చెట్టు కింద కూచో బెట్టి, అనునయంగా వీపు నిమురుతూ ప్రక్కనే కూచున్నాడు. మోకాళ్ళమీద తల ఆన్చి వెక్కి వెక్కి ఏడుస్తూనే ఉన్నాడు పాషా.

లోపల్నించి నవాబుసాబ్ గానీ, బేగం సాబ్గానీ, వచ్చి చూసి నట్టులేదు. కాని శవాన్ని తొందరగా ఎత్తెయ్యమని ఆదేశం పంపింది బేగంసాబ్. అమ్మ హిందువా, ముస్లిమా ? దహనం చెయ్యాలా, ఖననం చెయ్యాలా ? అన్న చర్చ మొదలైంది. ఏడుపు ఆపి వింతగావింటున్నాడు పాషా. ఆఖరికి అమ్మ బుదన్ఖాన్ను నికాహ్ చేసుకున్నది కాబట్టి ముస్లిమేనని తేల్చారు. తతంగమంతా జరిపించారు. బొందలగడ్డకి పాషాను తీసుకెళ్ళారు. బొందలో శవాన్ని దించాక, మొహంపై నించి గుడ్డను తొల గించి, ఆఖరిసారిగా అమ్మను చూడమని తనను దగ్గరికి తీసుకెళ్ళారు. అమ్మ మొహం చూడగానే అంతసేపూ అదిమి పట్టిన దుఃఖం కట్టలు తెగింది

